జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రాధాకృష్ణన్ విజయంపై హర్షం

**సరుబుజ్జిలి, సెప్టెంబరు 10(వార్త):** భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి, బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ విజయంతో దేశ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని సరుబుజ్జిలి బిజెపి మహిళా మండల అధ్యక్షురాలు: బాడాన యమున అన్నారు. రాధాకృష్ణన్ గెలుపు పట్ల సరుబుజ్జిలి మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు వెల్పుల గోవిందా రావు నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు సహా పలువురు హర్షం వ్యక్తం చేశారు. సీపీ రాధాకృష్ణన్ అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా న తన పదవిని అద్భుతంగా నిర్వహిస్తారు. ఆయనకున్న అపార అనుభవం, నాయకత్వ పటిమ దేశ ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయి అని శ్రీకాకుళం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వెల్పుల గోవిందరావు పేర్కొన్నారు.



# రసవత్తరంగా క్రీడా ఎంపికలు

**పలాస, సెప్టెంబరు 10(వార్త):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలాస క్రీడా మైదానంలో బుధవారం జరిగిన మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్)14 సంవత్సరాలు, 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు కబడ్డీ, బ్యాడ్మింటన్, యోగా ఎంపికలు నిర్వహించారు. ఎంపికలకు మండలంలో ఉన్న వివిధ పాఠశాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు డివిజనల్ స్థాయి ఆటలు పోటీలకు అర్హత సాధించిన వారు కబడ్డీ లో బాలురు బాలికలు 30 మంది, బ్యాడ్మింటన్ 20 మంది, యోగ 20 మంది ఎంపికై డివిజన్ స్థాయిలో పాల్గొంటారు. గురువారం ఖో - ఖో, వాలీబాల్, చెస్ ఎంపికలు జరుగుతాయని, సమయానికి తగినట్లుగా క్రీడాకారులు హాజరుకావాలని ఎమ్మెస్పో ఎస్. చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లా సంతోష్ కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె. తాతయ్య, పాఠశాల సిబ్బంది కార్యదర్శి పి. కృష్ణారావు, శ్రీకాకుళం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పి తవిటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్. పద్మలోచనం, బి. శంకర్రావు, ఆర్ శ్రీనివాసరావు, ఎస్.వి. జోగారావు, సి.హెచ్. రామోజీ, టి. గీత, పి. సునీత, టి. గణేష్, బి. రవి కాంత్ ఎంపికల న్యాయ నిర్ణేతలుగా నిర్వహించారని మండల ఎమ్మెస్పో ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.



## 'దాసరి'ని అభినందించిన పార్టీ శ్రేణులు

**మందస, సెప్టెంబరు 10(వార్త):** అంకితభావంతో పని చేసే సమర్థుడైన దాసరి తాతారావుకు ఆంధ్రప్రదేశ్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ లభించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు అన్నారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతానికి చెందిన లొహరిబంద పంచాయతీ గొల్లలపాలెం గ్రామానికి చెందిన దాసరి తాతారావు ఏపీ బ్యాక్ వర్డ్ క్లాసెస్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు గొల్లలపాలెం వెళ్లి, తాతారావుతో పాటు ఆయన సతీమణి, మాజీ ఎంపీపీ దాసరి జయలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి దాసరి దంపతులు అందిస్తున్న సేవలను కొనియాడారు. పార్టీలో నిరుపమానమైన సేవలందించడంతో తాతారావుకు ఈ పదవి వరించిందన్నారు. అనంతరం దుశ్శాలువ, పూలమాలలతో తాతారావు, జయలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, పలాస కాష్యూ లేబర్ యూనియన్ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, సవర రాంబాబు, గోపాల్, నాగరాజు, తారక, రమేష్, సంతు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరుల దోపిడీకే ఆపరేషన్ కగార్



**-న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసాద్**

**-ఘనంగా కుమారన్న, సీతారాముల 27వ వర్ధంతి సభ**

**పలాస, సెప్టెంబరు 10(వార్త):** దేశంలో ఉన్న సహజ వనరులను దోపిడీ చేయడానికి, బహుళజాతి సంస్థలకు ఊడిగం చేయడానికే కేంద్రంలో మోడీ షా నేతృత్వంలోని బీజేపీ సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను అంతమొందిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్ అన్నారు. పలాస మండలం లొత్తూరులో పంచాయితీలోని లొత్తూరు నుండి పెద్దగంతరు వరకూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పెద్దగంతరులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అడవులను, సహజ వనరులను, ఖనిజ సంపదను కాపాడుతున్న ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో అంతమొందిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మధ్య భారతంలో ఛత్తీస్గఢ్ దండకారణ్యం ప్రాంతంలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన ఖనిజ సంపదను అదాని అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడంలో భాగమే ఆపరేషన్ కగార్ ను ప్రచారం చేస్తున్నారని అన్నారు. మావోయిస్టులను అంతం చేస్తామనే పేరుతో ఆదివాసీలను అంతం చేస్తున్నారు . ఈ దేశంలో మావోయిస్టులు ఏ లక్ష్యం కోసం పోరాడుతున్నారో ఏ సమస్యలపై పోరాడుతున్నారో ఆ సమస్యలను పరిష్కరించడం చేతగాని పాలకులు , రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పాలకులు కగారు పేరుతో బహిరంగంగా చంపుతామని ప్రకటించడం రాజ్యాంగ ఉల్లంఘనేనని ప్రసాద్ అన్నారు. కామ్రేడ్ కుమారన్న కామ్రేడ్ సీతారాములు ఆదివాసీలను, సహజ వనరులను రక్షించాలని ఆయుధాన్ని చేతపట్టి దోపిడీ పీడనలేని సమాజం కోసం నూతన సమాజ సాధనే లక్ష్యంగా అమరులయ్యారన్నారు. కుమారన్నతో పాటుగా సహసర కామ్రేడ్ సీతారాం ఆదివాసి కుటుంబంలో జన్మించి ఆదివాసి ప్రజల విముక్తి విప్లవోద్యమం ద్వారా సాధ్యమని సాయుధ పోరాటమే సరైన మార్గమని నమ్మి ఆ మార్గంలో పయనించి కుమారన్నతో పాటు అమరుడయ్యారని వారి అమరత్వాన్ని కొనియాడారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని యూరియా సైతం రైతులకు అందడంలేదని ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బిఫోర్ పేరుతో ప్రజలను వంచిస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షులు ఎం. లక్ష్మి మాట్లాడుతూ కుమారన్న, సీతారాములు కలలు గన్న సమాజం కోసం మనం పాటుపడాలని ఆ దిశగా మనం ప్రయాణించాలని ఆమె పిలుపునిచ్చారు. స్త్రీలపై జరుగుతున్న అణిచివేతలు, అన్యాయాలు, అక్రమాలకూ దోపిడీకి వ్యతిరేకంగా కుమారన్న నిలబడ్డారని, ఈ దేశంలో కోట్లాది ప్రజల విముక్తి విప్లవం ద్వారానే సాధ్యమని కుమారన్న సీతారాములు భావించారని, అందుకు వారి వ్యక్తిగత జీవితాలను వదిలి, కుటుంబాలను వదిలి సమాజ విముక్తి కోసం త్యాగాలు చేశారని, వారి అమరత్వం రమణీయమైనదని కొనియాడారు. ఉచిత పథకాల పేరుతో మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. అరుణోదయ సాంస్కృతిక ప్రదర్శనలు సభను ఉత్తేజపరిచాయి. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షత వహించిన ఈ సభలో సిపిఐ ఎం.ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు , అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ , ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సవళాపురం కృష్ణవేణి, ఏఐకేఎస్ నాయకుల గొరకల బాలకృష్ణ , మామిడి భీమారావు, జుత్తు వీరాస్వామి, పి ఓ డబ్ల్యు నాయకులు పోతనపల్లి కుసుమ , బతకల ఈశ్వరమ్మ, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ , అరుణోదయ జిల్లా కార్యదర్శి స్వర రామారావు, పీవైయల్ నాయకులు సార్ జగన్, సవర సోమేశు, సవర బంగ్లా కుమార్ , పోతనపల్లి మల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ సీమను , మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## రావిపాడు పాఠశాలను పరిశీలించిన ఎంఈవో



**జలుమూరు, సెప్టెంబరు 10(వార్త):** జలుమూరు మండలం రావిపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ - 2 వరప్రసాదరావు ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం పాఠశాలకు వెళ్లిన ఆయన విద్యార్థుల హాజరు ఏ మేరకు ఉందో ఉపాధ్యాయుడు పల్లి రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులంతా సమయ వేళలు పాటించే దిశగా కృషి చేయాలని తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. యూనిఫామ్స్ తప్పనిసరిగా ధరించాలని విద్యార్థులకు తెలియజేశారు.

## గ్యాస్ లీక్.. వ్యాపించిన మంటలు

**నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త):** నరసన్నపేటలోని పెద్దపేట సమీపంలో ఉన్న జగన్నాథపురం వద్ద ఓ ఇంట్లో గ్యాస్ స్టవ్ లీకై మంటలు వ్యాప్తి చెందాయి. బుధవారం ఉదయం ఈ ఘటన జరగగా.. కుటుంబ సభ్యులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక బృందం మంటలు అదుపు చేయడంతో కథ సుఖాంతమైంది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. సమీప ప్రాంత ఇళ్ల వారు భయభ్రాంతులకు గురయ్యారు.



# కానిస్టేబుల్ మురళీకృష్ణకు పోలీసుల నివాళులు



## రూ.లక్ష సాయం అందజేత

**మందస, సెప్టెంబరు 10(వార్త):** శ్రీకాకుళం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో పోలీసు కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న బి.మురళీకృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు. మందస పట్టణానికి చెందిన మురళీకృష్ణ మృతదేహాన్ని మందస తీసుకువచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీమహేశ్వరరెడ్డి ఆదేశాలు మేరకు మురళీకృష్ణ అంత్యక్రియలకు పోలీసులు హాజరై, నివాళులు అర్పించారు. పోలీస్ డిపార్ట్ మెంట్ తరుపున తక్షణం సాయం కింద మంజూరు చేసిన లక్ష రూపాయల నగదును మురళీకృష్ణ భార్య మమతరాణి బెహరాకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎన్.శంకర్ ప్రసాద్ అందజేశారు. మందసలోని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మందస పోలీసు స్టేషన్ ఎస్సై కె.కృష్ణప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలలో సంకల్పయాత్ర

**మందస, సెప్టెంబరు 10(వార్త):** మందస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 10రోజుల సంకల్పయాత్రలో భాగంగా ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. పీఓసీఎస్ఓ చట్టం, మహిళలు పని చేసే చోట వారి భద్రత, భేటి బచావో-భేటీ పడావో, మహిళలు, కిశోరి బాలికల ఆరోగ్య భద్రత తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు సీహెచ్ వీ రామలక్ష్మి, పి.జయలక్ష్మి ప్రిన్సిపాల్ బి.తేజేశ్వరరావు, వెంకటమోహన్, రమణమూర్తి, పి.గోవిందరాజులు, డి.శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## హరిపురంలో భక్తులకు మహా అన్నదానం



**మందస, సెప్టెంబరు 10(వార్త):** వినాయకచవితి నవరాత్రులు పూర్తయిన సందర్భంగా బుధవారం భక్తులకు మహాఅన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మందస మండలంలోని హరిపురంలో గల పాతజాతీయ రహదారిలో వినాయకచవితి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా, వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి పూజ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నవితరణ జరిపారు. వేలాది మంది భక్తులు పాల్గొని, అన్న ప్రసాద స్వీకరణ చేశారు.



## వసతిగృహాన్ని వినియోగంలోకి తీసుకురండి

**జలుమూరు, సెప్టెంబరు 10(వార్త):** దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖ లింగేశ్వర క్షేత్రంలో పదేళ్ల క్రితం 50 లక్షల పర్యటకశాఖ నిధులతో నిర్మించిన యాత్రికుల వసతిగృహాన్ని ఇప్పటివరకు ప్రారంభించకుండా, నిరుపయోగంగా ఉంచడం ఎంతవరకు సమంజసమని శ్రీముఖలింగేశ్వర ఆలయ అనువంశిక అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ ప్రశ్నించారు. వేలాది యాత్రికులు రోడ్డు పక్కన రాత్రివేళలో నిద్రించడం వంటి పరిస్థితులు వస్తున్నాయి. కాబట్టి తక్షణమే వసతి గృహాన్ని పునరుద్ధరించి యాత్రికులకు ఉపయోగపడేలా చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసీకి మంగళవారం వినతిపత్రం అందించారు.

## పనిచేయని చేతి పంపు

**జలుమూరు, సెప్టెంబరు 10(వార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం ఆలయానికి ఎదురుగా ఉన్న తాగునీటి చేతి పంపుకు మరమ్మతులు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంవత్సర కాలంగా చేతిపంపు పని చేయడం లేదని, పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు లేవన్నారు. భక్తులు తాగునీటికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం



**పలాస, సెప్టెంబరు 10(వార్త):** జిల్లా ఆంధత్వ నివారణ సంఘం, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, వైజాగ్, పలాస శ్రీ సత్యసాయి సేవా సంఘం వారి సహాకారం తో, పలాస సత్య సాయి మందిరం లో నేత్ర వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్య బృందం, ఆప్టమ్ వివేకవర్మ, నేత్ర వైద్య అధికారి రోణంకి వెంకటరమణ కంటి పరీక్షలు నిర్వహించారు. 70 మందికి కంటి పరీక్షలు జరుపగా,21 మంది కంటి శుక్లం ల ఆపరేషన్ కు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వినర్ ఇప్పిలి తిరుమల రావు, కార్యవవర్గం సభ్యులు, డోకి జగదీశ్ బోయిన కామేశ్వరరావు, పొట్నూరు శ్రీనివాసరావు, పొట్నూరు కొండల రావు, కో ఆర్డినేటర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. నేత్ర వైద్యం కి సంబందించిన అత్యాధునిక శస్త్ర చికిత్సలు ఆరోగ్య శ్రీ లో ఉచితంగా జరుగుతున్నాయి.. ప్రజలు ఈ అవకాశం ని వినియోగించుకోవాలి. ఈ క్యాంపు కి వచ్చిన పేషెంట్స్ కి పలాస సత్య సాయి సేవా సమితి సంఘం వారు ఉచితంగా భోజన సదుపాయం కల్పించారు. వారి సేవానిరతి కి అభినందనలు.

## క్రీడా పోటీలకు శ్రీసత్యసాయి విద్యా విహార్ విద్యార్థుల ఎంపిక

**పలాస, సెప్టెంబరు 10(వార్త):** పలాస మండలంలో జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో పలాస మండలం కు చెందిన శ్రీ సత్య సాయి విద్యా విహార్ రామకృష్ణాపురం స్కూల్ విద్యార్థులు మండల యోగ పోటీల్లో అండర్-14 బాలుర విభాగంలో మొదటి ఆరు స్థానాల్లో, ఐదు స్థానాలు, అండర్ -14 బాలికలు విభాగం లో ఒకరు, అండర్ -17 విభాగం లో ముగ్గురు మొత్తం 9 మంది మండల స్థాయి ఎంపికలో హాజరవ్వగా, బాడ్మింటన్ లో ఒకరు, కబడ్డీ లో ఒకరు ఎంపికయ్యారు.మొత్తం 11 మంది శ్రీ సత్యసాయి విద్యావిహార్ నుండి మండల స్థాయికి క్రీడ పోటీలకు హాజరయ్యారు. పిఈటిలు, కిరణ్, గురునాథ్ కు పలువురు అభినందించారు.



# టిడ్కో ఇళ్లు ..లబ్ధిదారులకు అందజేస్తాం

**-మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**



**పలాస, సెప్టెంబరు 10(వార్త):** అర్బన్ హౌసింగ్ ఏపీ టిడ్కో ద్వారా 912 ఇల్లు మంజూరు చేసి నిర్మాణం పూర్తి కాబడి యున్నవని వాటిని లబ్ధిదారులకు అందజేస్తామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు వెల్లడించారు. అవి 300 చ.అ. గలవి -336, 365 చ.అ. గలవి -480, 430 చ.అ. గలవి - 96, సదరు 912 ఇళ్లకు లబ్ధిదారులను గుర్తించి అందులో 706 మంది లబ్ధిదారులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని, మిగిలిన 206 మంది లబ్ధిదారులకు సేల్ డీడ్ తయారు చేయడం పూర్తి అయిందన్నారు. ఈ విషయాలను పలాస నియోజకవర్గం శాసన సభ్యురాలు గౌతు శిరీషకి నివేదించి తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని, వీరితో త్వరలో రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరుగుతుందని, బ్యాంకు రుణములు కూడా మంజూరు చేయడం జరుగుతుందని కమిషనర్ వారు తెలియజేశారు. మిగిలిన 206 లబ్ధిదారులకు మెప్మా సిబ్బంది ద్వారా బ్యాంకు రుణముల కొరకు ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందని,కావున రిజిస్ట్రేషన్లు కానీ లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయము వద్దకు వచ్చి మెప్మా సిబ్బందితో కలిసి బ్యాంకు రుణంలు, మార్టు గేజులు చేయించు కొనవలసినదిగా కమిషనర్ తెలియజేశారు.

# బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త):** ప్రతి ఒక్క బాలిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ పిఓ శోభారాణి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సంకల్ప అవగాహన కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొన్నారు. బాలికలకు చట్టాలపై అవగాహన లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఆడపిల్లలకు అవగాహన లేని సమయములో బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని వాటిని అరికట్టించే ప్రక్రియ అందరూ పై ఉందని ఆమె తెలిపారు. ఇప్పటికే చాలా చోట్ల సైబర్ నేరాలు, బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా క్యూ ఆర్ కోడ్ ఫోక్స్ చట్టాలు పై అవగాహన కలిగా ఉండాలనీ అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం బాలికల శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంకల్పంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలికలు చదువులపై ఆసక్తి చూపాలని తెలిపారు.

కార్యక్రమంలో సూపర్వైజర్ రమణమ్మ ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు బాలికలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వివిధ పోటీలు




**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 10(వార్త):** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు విద్యాశాఖ ఆదేశాలమేరకు వారధి ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో మండలస్థాయి వ్యాసరచన, వకృత్వ పోటీలు మండల విద్యాశాఖాధికారుల పర్యవేక్షణలో మున్సిపల్ బాలికొన్నత పాఠశాల లో నిర్వహించారు. ఈ పోటీల్లో మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల రత్తకన్న విద్యార్థులు "వ్యాసరచన" పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. వకృత్వ పోటీలలో మున్సిపల్ బాలికొన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలను ఇరువురు మండల విద్యాశాఖాధికారులు కురమాన అప్పారావు, విశ్వనాథం మరియు ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది అభినందనలు తెలిపారు. వీరికి సెప్టెంబర్ 16 న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఇరువురు ఎంఇఓ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బాలికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసులు, ఉమాశంకర్ మాస్టారు, ఆంగ్లోపాధ్యాయులు సూర్యం మాస్టారు, లొద్దపుట్టి ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, సిబ్బంది దేవరాజు, సోమేష్, గణేష్, సత్యనారాయణ, ఆశి రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు



**మందస, సెప్టెంబరు 10(వార్త):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులతో ఉపాధ్యాయులు వినూత్న ఆలోచన చేశారు. పల్లిసారధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులను తయారు చేసి, అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు రెయ్య రుద్రమూర్తి వీటిని ప్రదానం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పూర్తి వివరాలతో ఆకర్షణీయంగా ఉండాలనే ఉద్దేశంతో గుర్తింపు కార్డులను ప్రదానం చేసినట్లు రుద్రమూర్తి తెలిపారు. విద్యార్థుల విద్యాప్రగతి, నడవడిక పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతీ గ్రామానికి పాఠశాలలే దర్పణం లాంటివని, అలాంటి పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో పాటు సామాజిక బాధ్యతగా ఆర్థికంగా, నైతికంగా సహకరించాలని కోరారు. పాఠశాల సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం చేస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తిని కుసుమ హేమంతరావు, ఎస్ఎంసీ చైర్ పర్సన్ దున్న కవితరమేష్, గుంట కోదండరావు, కె. మాధవరావు, బి.అన్నపూర్ణ, ఎస్.పాపారావు, ఎం.హరనాద్, ఎన్.విష్ణుమూర్తి, ఎస్.సీతమ్మ, కె.నాగభూషణ్, టి.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కొట్లాట కేసులో నిందితుడికి మూడు నెలల జైలు, రూ.1000 జరిమానా

**పలాస, సెప్టెంబరు 10(వార్త):** పలాస మండలం కాశీబుగ్గ పట్టణ్ణికీ చెందిన మదన్ మోహన్ పండాకు కొట్లాట కేసు లో వెయ్యి రూపాయలు జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ, పలాస కోర్టు జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి తీర్పునిచ్చారని, ఈ విషయాన్ని కాశీబుగ్గ సిఐ పి. సూర్యనారాయణ బుధవారం తెలిపారు.కేసు వివరాలోకి మేరకు ఇలా ఉన్నాయి. 3 మార్చి 2022 సంవత్సరంలో జరిగిన కొట్లాట కేసు లో తలాస్ మన్మధరావు ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి హెచ్ సి బి డిల్లేశ్వరరావు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి రమేష్ వాదనలు వినిపించిగా ఈ కేసులో నేరం రుజువు కావడంతో తుది తీర్పు ఇచ్చారని కాశీబుగ్గ సిఐ తెలిపారు.



# మండల స్థాయి క్రీడా ఎంపిక జాబితా

**పలాస, సెప్టెంబరు 10(వార్త):** నగరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండో రోజు జరుగుతున్న మండల స్థాయి అండర్-14, అండర్-17 విభాగాలలో బుధవారం ఖో ఖో, వాలీబాల్, చెస్ ఎంపికలు నిర్వహించారు. మండలంలో గల 16 ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూల్స్ నుంచి సుమారు 190 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో 77 మంది డివిజనల్ స్థాయి పోటీలకు మండల టీంగా అర్హత సాధించారు. ఈ నెల 15 -17 వరకూ పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే పోటీలలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల ఎంఈఓ బి. వెంకటరమణ, స్థానిక ప్రధానోపాధ్యాయులు టి. హేమారావు, ఎస్ఎంసీ చైర్మన్ బి. లక్ష్మి పతి, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. గజేంద్ర రావు, వ్యాయమ ఉపాధ్యాయులు జే. నారాయణ, మున్నా, శివ, రమ్య, వెంకటేశ్వరి, శ్రీను, కోటి, హరి, వాణి కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుడు గున్న రాజుకు ఘన సన్మానం



**మందస, సెప్టెంబరు 10(వార్త):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గున్న రాజుకు ఘన సన్మానం లభించింది. మందస మండలంలోని అంబుగాం పంచాయతీలో గల లింబుగాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాజు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రాజును ఆ గ్రామ ప్రజలు, ఎస్ఎంసీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా రాజు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం, బోధనలో మెళుకువలు, పాఠశాల పరిసరాలను ఎంతో చక్కగా ఉంచడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు, ఎస్ఎంసీ చైర్మన్ సాలిన వెంకటరావు, వైస్ చైర్మన్ పత్రి విజయమోహనరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్మోహన రావు, కొండలరావు, తాతారావు, మన్మధ రావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆదివాసీలకు అండగా..

# పోరాడిన యోధులు కుమారన్న, సీతారాములు

**-కుడుమసాయిలో ఘనంగా 27వ వర్ధంతి సభ**



**మందస, సెప్టెబరు 10(వార్త):** ఆదివాసీలకు అండగా నిలబడిన విప్లవ పోరాట యోధులు కుమారన్న, సీతారాముల 27వ వర్ధంతి సభ మందస మండలంలో గిరిజన ప్రాంతమైన కుడుమసాయి గ్రామంలో సీపీఐ ఎంఎల్ జనశక్తి అధ్వర్యంలో సభా అధ్యక్షుడు సవర రాజు అధ్వర్యంలో, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోనేరు రమేష్ చేతులు మీదుగా కుమారన్న చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు. అలాగే సవర భీమరాజు, భీముడు కూడా పూల మాలలు వేసారు ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ శ్రీకాకుళం జిల్లా నాయకులు కామ్రేడ్ మద్దిల రామారావు లు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం కుడుమసాయి ఆదివాసీ గిరిజన గ్రామంలో అమరవీరులు కుమారన్న, సీతారాముల ఇరవై ఏడవ వర్ధంతి సభలో సీపీఐ యం.యల్ జనశక్తి , రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడు కోనేరు రమేషన్న మాట్లాడుతూ.

శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటంలో తానెత్తిన తుపాకీని విడవకుండా. ఎగరేసిన ఎర్రజెండాని తుది శ్వాస వరకూ సమున్నతంగా నిలబెట్టిన నక్సల్బరీ తరం విప్లవ యోధుడు కామ్రేడ్ కుమారన్న తనపోరాట జ్వాలను తన విప్లవాదర్శంతో ఊపిరులూది నేటికీ పదిలంగా నిలబెట్టిన గిరిజనుల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ కుమారన్న, శ్రీకాకుళం పోరాటంపై దారుణమైన అణచివేత, ఊచకోత కొనసాగి, తన విప్లవ సహచరులంతా అమరులైపోయి. ఆ ఉద్యమంపైన, నక్సల్బరీ సిద్ధాంతంపైన విమర్శల అడవాన కురుస్తున్న సందర్భంలో ప్రతికూల పరిస్థితుల మధ్య విప్లవం పట్ల చెదరని అచంచల విశ్వాసంతో కామ్రేడ్ కుమారన్న తన జీవితాన్ని విప్లవోద్యమానికి పునరంకితం చేశారు. కష్టాలు, కన్నీళ్లు, దారిద్ర్యం, కఠినాతి కఠినమైన పరిస్థితుల నేపథ్యంలో విప్లవ రణరంగంలోకి ఉరికి వచ్చాడు కామ్రేడ్ కుమార్. పోరుగడ్డ బొడ్డపాడులో రైతు కుటుంబానికి చెందిన గున్నమ్మ సింహాద్రిలకు మూడో సంతానంగా జన్మించిన కామ్రేడ్ కుమారన్న తన బాల్య దశ నుండి తాను అమరత్వం చెందినంత వరకూ విప్లవోద్యమానికే అంకితమయ్యారన్నారు. బాలల సంఘంలో చేరడం, కొరియర్ గా విద్యార్థి దశలోనే సహకరించడం మొదలుకొని సుమారు నాలుగు దశాబ్దాల కాలం అడవిలో ఆయుధమై ఆదివాసీలకు అండగా నిలబడ్డారు. పీడిత ప్రజలు, రైతులు, కార్మికుల విముక్తి కోసం పోరాడారన్నారు.

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కుమారన్న 27వ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీలు ఈ దేశానికి మూల వాసులు కామ్రేడ్ కుమారన్న, సీతారాములకు, శ్రీకాకుళ అమరవీరులకు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తరపున జోహార్లు అర్పిస్తూ కామ్రేడ్ కుమారన్న బొడ్డపాడులో పుట్టి విద్యార్థి దశ నుండే కమ్యునిస్టు పార్టీ లకు ఆకర్షితుడై, రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదిగి తను అమరత్వం చెందే వరకు తను పట్టుకున్న తుపాకీని క్రిందకు దించకుండా పోరాడిన నాయకులు కుమారన్న, తనతో సహచరుడు సీతారాములు అమరులయ్యారన్నారు. కానీ వారి ఆశయాలు పరిపూర్తి కాలేదని, దేశంలో , రాష్ట్రంలో పాలన చేస్తున్న నాయకులు, ప్రతి పక్ష నాయకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తద్వారానే కుమారన్న ఆశయాలను ముందుకు తీసుకుపోయేందు అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో గిరిజన శక్తి సంక్షేమ సంఘం నాయకులు గిరి, మాధవరావు, చిన్ని క్రిష్ణ, ధర్మరాజు, శ్రీరాములు, ఈశ్వర రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డినివలస వెంకటాపురంలో పొలం పిలుస్తుంది

**సారవకోట, సెప్టెంబరు 10(వార్త):** అలుదు పంచాయతీ వడ్డినవలస గ్రామంలో మంగళవారం పోలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో యూరియా వాడకంపై రైతులకు వివరించారు చిడా పీడా నివారణ కోసం పలు విషయాలు రైతులకు సూచించారు. ఆయనతోపాటు సిబ్బంది పలు రైతులు పాల్గొన్నారు.

## వృద్ధులకు రేషన్ పంపిణీ



**జలుమూరు, సెప్టెంబరు 10(వార్త):** శ్రీముఖలింగం గ్రామంలో నాయుడుగారి ఫౌండేషన్ ద్వారా తన 40 వ జన్మదినం సందర్భంగా మంగళవారం పలువురు దివ్యాంగులకు, వస్త్రాలు, వృద్ధ మహిళలకు చీరలు ,రేషన్ కిట్ లు, ఫ్రూట్స్ నాయుడు గారి ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు, సామాజిక కార్యకర్త నాయుడుగారి రాజశేఖర్ పంపిణీ చేశారు.

## జేసీఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 10(వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెసిఐ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ అండ్ లైఫ్ స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కెరీర్‌ను ఏ విధంగా మలచుకోవాలి లక్ష్యంను ఏ విధంగా చేరుకోవాలి జోన్ ట్రైనర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యాపకులు దుర్యోధన శివకుమార్, ప్రెసిడెంట్ కాళ్ళ జైదేవ్, షణ్ముఖరావు, జేసీఐ వీక్ చైర్మన్ వెచ్చా వాసవి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఏపీఎంగా కూర్మారావు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 10(వార్త):** ఇచ్ఛాపురం మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా పైడి కూర్మారావు విధుల్లో చేరారు. ఈయన ప్రస్తుతం మందస మండ లం ఏపీఎంగా పనిచేస్తూ ప్రస్తుతం బదిలీపై ఇక్కడ జాయిన్ అయ్యారు.మండల సమైక్య సిబ్బంది వివోఏలు గ్రామ సంఘ సిబ్బంది అందరూ స్వాగతం పలికారు.

## నరసన్నపేట బంగారం వ్యాపారి హత్య కేసులో ఇద్దరి అరెస్టు

**నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త):** నరసన్నపేటలో సంచలనం రేపిన బంగారం వ్యాపారి పొట్నూరు గుప్త హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని డిఎస్పి లక్ష్మణ తెలిపారు. మంగళవారం నరసన్నపేట సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హత్య కేసులో మురళి అప్పలరాజ, జవ్వాది సంతోష్ కుమార్లను అరెస్ట్ చేసినట్లు, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి కేజీ 33 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్టు మంగళవారం సాయంత్రం పత్రిక ప్రకటనలో తేలిపారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546